జాతీయభావం కలిగి ఉండాలి

● ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: దేశంలోని ప్రతి పౌరుడు జాతీయభావం కలిగి ఉండాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఇరపాడుగూడ, గొట్టిపల్లి గిరిజన గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన నామట్టి–నాదేశం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. దేశ సేవ చేయాలని, అమరవీరులకు వందనం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో పావని, ఈవోపీఆర్డీ కృష్ణారావు, ఏపీవో ప్రేమలత, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైస్సార్‌సీపీ నాయకులు బూర్లె శ్రీనివాసరావు, కామక త్రినాథరావు, యర్లంకి ధర్మారావు, ఫీల్డు అసిస్టెంట్లు, గొట్టిపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, వలంటీర్లు పాల్గొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఆమదాలవలస రూరల్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. కట్యాచార్యులపేట గ్రామ పంచాయతీలో నామట్టి–నాదేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. మొక్కల అవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొక్కలను సంరక్షించాలని ప్రతిజ్ఞ జేశారు. పాడి, పంటలు అభివృద్ధి చెందాలంటే చెట్లను సంరక్షించుకోవాలన్నారు.



కొత్తూరు: గొట్టిపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి తదితరులు

కార్యక్రమంలో ఉపాధి ఈసీ రాము, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భక్తి ఉండాలి

జలుమూరు: ప్రతి వ్యక్తికి దేశంపై ప్రేమతోపాటు భక్తి కూడా ఉండాలని డ్వామా పీడీ చిట్టి రాజు అన్నారు. యలమంచిలి ఉన్నత పాఠశాలలో నా మట్టి–నాదేశం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. దీనికి ముందు ప్రతిజ్ఞ చేసి మాట్లాడారు. ప్రతి వ్యక్తి మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, ఎంపీడీవో ఎల్.వి.అప్పారావు, ఏపీవో పట్ట సోమేశ్వరరావు, సర్పంచ్ మెండ రవికుమార్, మండల సలహాదారు పైడి విఠలరావు, చల్లవానిపేట అధ్యక్షులు పి.రాజప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

సారవకోట: బుడితి సీహెచ్‌సీ ఆవరణలో నామట్టి–నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మురళి, నాయకులు నక్క తులసీదాస్, రాజశేఖర్, రామకృష్ణ తదితరులన్నారు.

బూర్జ: కాళపర్తి గ్రామంలో సర్పంచ్ బి.వి.నాయుడు ఆధ్వర్యంలో నామట్టి–నాదేశం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నేల తల్లికి నమస్కారం–వీరులకు వందనం చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధి హామీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరు: బలద, హంస, కుంటిభద్ర గ్రామాల్లో నామట్టి–నాభూమి కార్యక్రమం జరిగింది. బలదలో సర్పంచ్ సారిపల్లి భారతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ప్రసాదరావు, కుంటిభద్రలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మొక్కల నాటారు. వీరులకు వందనం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులుఅగతమూడి రంజిత్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నరసన్నపేట: నామట్టి– నా దేశం కార్యక్రమంలో భాగంగా దేశవానిపేట వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య పాల్గొన్నారు. స్వాతంత్ర్యోద్యమ నాయకులకు నివాళి అర్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదనరావు, ఏపీఓ యుగంధర్ పాల్గొన్నారు.

పొందూరు: లోలుగు నామట్టి–నాదేశం కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. పీఎం, సీఎం సందేశాలు, అమర వీరుల వివరాలతో ఉన్న శిలాఫలకాన్ని జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు ఆవిష్కరించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో 75 మొక్కలను నాటారు. అమరవీరుడు మజ్జి వెంకటరమణ తండ్రిని సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిహరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



బూర్జ: మొక్కలు నాటుతున్న దృశ్యం



జలుమూరు: శిలాఫలకం ఆవిష్కరిస్తున్న పీడీ చిట్టి రాజు



సారవకోట: దేశ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం



కొత్తూరు: బలదలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు



నరసన్నపేట: ప్రతిజ్ఞ చేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య తదితరులు



పొందూరు: ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

చంద్రబాబు జిల్లాకు చేసింది శూన్యం

● సీఎం జగన్ హయాంలోనే అభివృద్ధి



పాతపట్నం: మాట్లాడుతున్న మామిడి శ్రీకాంత్

పాతపట్నం: ముఖ్యమంత్రిగా చంద్రబాబు జిల్లాకు చేసింది శూన్యమని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలో పర్యటించిన చంద్రబాబు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. పాతపట్నంలో విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. జిల్లాలో నీటి ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆయన కుమారుడు సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. 14 సంవత్సరాలు సీఎంగా ఉన్న చంద్రబాబు జిల్లాకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. కనీసం వంశధార ప్రాజెక్టుకు రూ. వంద కోట్లు కూడా ఇవ్వలేదని, పట్టిసీమ ప్రాజెక్టు పేరుతో కోట్లాది రూపాయలు మంజూరు చేసుకుని అవినీతికి పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు వంశధార అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారని, ఈ ప్రాజెక్టుకు బొడ్డేపల్లి రాజగోపాలరావు పేరును పెట్టారన్న విషయం చంద్రబాబుకు గుర్తుందా అన్ని ప్రశ్నించారు. ఉద్దానం ప్రజలకు మంచినీటి కోసం రూ.700 కోట్లతో మోగా ప్రాజెక్టు నిర్మాణాన్ని సీఎం జగన్ చేపట్టారని, రూ.50 కోట్లతో కిడ్నీ బాధితులకు మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి, రీసెర్చ్ సెంటర్‌ను నిర్మించారన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్‌రెడ్డి, మెళియాపుట్టి వైస్ ఎంపీపీలు పాడి అప్పారావు, ఎస్.ఆదినాయుడు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఒరిగింది శూన్యం

కొత్తూరు: చంద్రబాబు కొత్తూరులో నిర్వహించిన యుద్ధభేరి కార్యక్రమంతో ప్రజలకు, వంశధార నిర్వాసితులకు ఒరిగింది శూన్యమని కొత్తూరు పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. కొత్తూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. యుద్ధభేరి కార్యక్రమం రాజకీయ లబ్ధికోసం తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 27 ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడే వంశధార ప్రాజెక్టు పనులు 70 శాతం జరిగాయన్నారు. అయితే వంశధార పనులను తానే చేయించినట్టు చంద్రబాబు ప్రకటించుకోవడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వంశధార నిర్వాసితులకు గ్రామాల నుంచి పోలీస్ బలగాలతో నెట్టేసిన సంఘటనలు నేటికీ బాధితులు మరిచిపోలేదన్నారు. సీఎంగా ఉన్నప్పుడు న్యాయం చేయని చంద్రబాబు తిరిగి సీఎంగా గెలిపిస్తే నిర్వాసితులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. యూత్ ప్యాకేజిల పేరుతో మంజూరు చేసిన రూ. 4,150 కోట్లను టీడీపీ నేతలో బినామీ పేర్లతో దోచుకుని అప్పట్లో కలమట వెంకటరమణకు, జిల్లా టీడీపీ నేతలకు అప్పగించారని అరోపించారు. వైస్సార్‌సీపీ జెండాతో ఎమ్మెల్యేగా గెలించిన కలమట వెంకటరమణ టీడీపీకి అమ్ముడుపోయి తిరిగి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం తగదన్నారు. సమావేశంలో వైస్సార్‌సీపీ నేతలు బూర్లె శ్రీనివాసరావు, వనుము లక్ష్మీనారాయణ, కామక త్రినాథరావు, యర్లంకి ధర్మారావు, గండివలస ఆనందరావు, పంకజదాస్, పడాల కృష్ణారావు, దూలి అప్పన్న, తిర్లంగి లక్ష్మీనారాయణ, మురపాక శంకరరావు, మోహనరావు ఉన్నారు.



కొత్తూరు: మాట్లాడుతున్న చింతాడ సూర్యనారాయణ తదితరులు

చంద్రబాబువి పచ్చి అబ్బందాలు



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ తులసీ వరప్రసాదరావు

కొత్తూరు: మాజీ సీఎం చంద్రబాబు మాటలు పచ్చి అబద్ధాలని వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. కొత్తూరులోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొత్తూరు సభలో చంద్రబాబు అడిన మాటలు, ఇచ్చిన హామీలు బూటకమన్నారు. నిర్వాసితులకు న్యాయం చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నిర్వాసితుల పంట పొలాలను బుల్‌డోజర్లతో తొక్కించేయడంతో పాటు ఎముకులు కొరికే చలిలో నిర్మాసితులను ముంపు గ్రామాల నుంచి పోలీస్ బలగాలతో నెట్టేసిన ఆయన నేడు నిర్వాసితులపై కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. అధికారంలోకి వస్తే రైతులను అదుకుంటానని చెప్పిన ఆయన 14 ఏళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో కలమట వెంకటరమణకు చంద్రబాడు టిక్కెట్ నిరాకరిస్తే వైఎస్సార్‌సీపీ తరపున సీఎం జగన్‌మోహన్‌రెడ్డి టిక్కెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించి రాజకీయ భిక్ష పెట్టారన్నారు. అయితే రాజకీయ లబ్ధి కోసం పార్టీ ఫిరాయించిన కలమట.. సీఎం జగన్‌ను విమర్శించడం తగదన్నారు. ఆయనకు మరోసారి బుద్ధి చెప్పడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కొత్తూరు మండలాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చెస్తానని చెప్పిన ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు ఏం చేశారన్నారు. సభలు, సమావేశాల్లో ప్రసంగాలు తప్పితే అభివృద్ధి పనులు చేయడంలో చేత కాదన్నారు. సమావేశంలో వైస్సార్‌సీపీ నాయకులు కొయిలాపు శ్రీనివాసరావు, సంజీవరావు, సనపల కోటేశ్వరరావు, రేగేటి కన్నయ్యస్వామి, కొయిలాపు సంజీవరావు, కూన అర్జున, పడాల వెంకటకృష్ణ, అగతమూడి అర్జున, రామకృష్ణ, చల్ల ధర్మరావు ఉన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ గెలిపించుకుందాం



బూర్జ మండలం పి.రామన్నపేట గ్రామంలో కొళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం.

బూర్జ : ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోగల పాలవలస పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. పి.రామన్నపేట గ్రామంలో సుమారు రూ.35 లక్షలు, మర్రిపాడు గ్రామంలో సుమారు రూ.23 లక్షలు, కొత్త లక్కుపురం గ్రామంలో సుమారు రూ. 24 లక్షలు, పాలవలస గ్రామంలో సుమారు రూ. 66 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయిల కార్యక్రమానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ తన పాదయాత్రలో జనం కష్టాలను చూశారని, అందుకే అధికారంలోకి వచ్చాక ఆ కష్టాలను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గ్రామానికి ఇంటింటికీ కుళాయిలు ద్వారా నవంబర్ నెల ఆఖరికి నీరు అందజేస్తామన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ గెలిపించుకుంటే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, ఏ.పి టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ చైర్మెన్ బగాది నారాయణమూర్తి, డీసీఎమ్ఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమం చేరువ

● 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. చిన్నమల్లిపురం, కొయ్యకొండ గ్రామాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా అర్హులకు అందించిన లబ్ధిని వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత సచివాలయ సిబ్బందికి, గ్రామ వలంటీర్లకు తెలియజేయాలన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. డ్రై నేజీని నిర్మించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరగా, సీసీ రోడ్లు, డ్రై నేజీ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సూర్యం, వైస్ ఎంపీపీ ప్రదీప్, పార్టీ నాయకులు గాంధీ, వై.సూర్యం, పడాల రంజిత్, పోతుల శ్రీనివాసరావు, వరదరాజులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



చిన్నమల్లిపురంలో మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

వేగవంతంగా అభివృద్ధి పనులు

● పీఆర్ ఎస్ఈ ఈవీఎస్ మూర్తి

పాతపట్నం: నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పీఆర్ ఎస్ఈ ఈవీఎస్ మూర్తి సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో పాతపట్నం, కొత్తూరు, మెళియాపుట్టి మండలాలకు చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయాల భవనాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన పనులు, సీసీ రోడ్లు, సామాజిక భవనాలు, జగనన్న కాలనీలు, నాడు–నేడు పనులు, ఉపాధి పనులపై సమీక్షించారు. ప్రస్తుతం బిల్లులు చెల్లింపులు కూడా వేగంగా జరుగుతున్నాయని, ఎవరికైనా సమస్యలుంటే డీఈఈ, తమ దృష్టిలో పెట్టాలని సూచించారు. సమావేశంలో టెక్కలి పీఆర్ ఈఈ సురేష్ కుమార్, డీఈఈ ఆర్.ఎస్.ప్రసాద్, మండల ఇంజినీర్ టి.ప్రసాదరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈవీఎస్ మూర్తి

ఆదమరిస్తే ప్రమాదమే..

సరుబుజ్జిలి: పురుషోత్తపురం–రొట్టవలస ఆర్‌అండ్‌బీ రహదారిలోని అవధానులు చెరువు వద్ద మురగడబట్టి కెనాల్‌పై నిర్మించిన రహదారి రక్షణగోడ రెండు నెలల క్రితం కూలిపోయింది. ఈ రహదారిలో ఆమదాలవలస నుంచి రొట్టవలస ప్రధాన రహదారి వరకు నిత్యం వాహనాలు ప్రయాణం చేస్తుంటాయి. రక్షణగోడ కూలిన ప్రదేశంలో ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఈ రహదారిలో రాత్రి వేళ కొత్తగా ప్రయాణం చేసేవారు ప్రమాదాలకుగురయ్యే అవకాశముందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఆర్‌అండ్‌బీ జేఈ ఆంజేయనాయక్ వద్ద ప్రస్తావించగా రక్షణగోడ నిర్మాణ నిధుల కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.



కూలిన రహదారి రక్షణగోడ

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

నరసన్నపేట: విద్యార్థి దశలో ఇంటర్ కీలకమని విశ్రాంత ఆర్‌ఐఓ రుక్మాంగధరరావు అన్నారు. స్థానిక జ్ఞానజ్యోతి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డేను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ విద్యపై దృష్టి పెడితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు రంగారావు, నిరంజనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.

ఈక్రాప్ నమోదు వేగవంతం చేయాలి

ఎల్.ఎన్.పేట: ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను ఈక్రాప్ యాప్‌లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పైడి లతశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని తన కార్యాలయంలో గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులతో శుక్రవా రం సమావేశం అయ్యారు. రైతులతో కలసి పంట పొలానికి వెళ్లి పండిస్తున్న పంటతో పాటు రైతు ఫొటో తీసి ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. పంటలను అమ్ముకునే సమయంలో, ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టం జరిగితే ప్రభుత్వం ఇచ్చే పరిహారం, బీమా పొందేందుకు ఈ క్రాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

జలుమూరు: రైతులు ఈ నెలాఖరులోగా తమ పంటలను ఈక్రాప్ యాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కె.సురేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఆయా గ్రామాలోకి వెళ్లి రైతులకు ఈ క్రాప్ నమోదుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

మహిళలకు నైపుణ్య శిక్షణ

బూర్జ: పెద్దపేట ఆర్డ్సు సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నట్టు డైరెక్టర్ నూక సన్యాసిరావు శుక్రవారం తెలిపారు. తొలివిడతలో 60 మహిళలకు కొబ్బరి పీచుతో వస్తువుల తయారీపై విలువ ఆధారిత శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు పూర్తి వివరాల కోసం దువ్వాడ భాగ్యవతిని.. రెండో బ్యాచ్‌లో బ్లాక్ పెయిటింగ్, మగ్గం వర్కుపై ఆమదాలవలస మండలం శ్రీనివాచార్యులుపేటలో శిక్షణ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. వివరాలకు అప్పలనాయుడు..77806 17418 సెల్ నంబర్‌ను సంప్రదించాలి.

స్పీకర్‌ను కలిసిన మహిళా పోలీసులు

ఆమదాలవలస: సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న తమను హోం శాఖలోనే కొనసాగించాలని మహిళా పోలీసులు కోరారు. ఈ మేరకు ఆమదాలవలస పట్టణంలో స్పీకర్ తమ్మినేని సీతారాంను శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన స్పీకర్ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయ మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ సుమలత, అసోసియేషన్ సభ్యులు చంద్రిక, సూర్యకుమారి, ప్రమీలరాణి శోభన తదితరులు ఉన్నారు.



స్పీకర్ సీతారాంకు వినతిపత్రాన్ని అందజేస్తున్న మహిళా పోలీసులు

నామినేషన్ల పరిశీలన

బూర్జ: పెద్దలంకాం గ్రామ సర్పంచ్ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికకు సంబంధించి దాఖలైన నామినేషన్లను అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఎమిదిమంది నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు ఎంపీడీవో ఎం.రవీంద్ర బాబు తెలిపారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్: మండలంలో కొత్త రోడ్డు వద్ద ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను మార్పిడి చేస్తున్నందున శనివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాగోలు సబ్‌స్టేషన్‌లోని కొత్తరోడ్డు, గోపీనగర్, తోటాడ, అక్కివరం, మహసాహెబ్‌పేట గ్రామాలకు సరఫరా వేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఈకేవైసీ పూర్తి చేయాలి



సిబ్బందికి సూచనలు చేస్తున్న గోపాల్

నరసన్నపేట: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రయోజనం పొందిన లబ్ధిదారుల ఈకేవైసీ శతశాతం పూర్తి చేయాలని బీసీ కార్పొరేషన్ ఏసీవో జి.గోపి సూచించారు. నరసన్నపేటలోని మూడు సచివాలయాలకు శుక్రవారం వెళ్లి ఈకేవైసీ ఏ మేరకు నిర్వహించారనేది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి లబ్ధిదారుని ఈకేవైసీ తీసుకోవాలన్నారు. నరసన్నపేట మండలంలో ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నాయని.. వారంలోగా దీన్ని అధిగమించాలన్నారు. అలాగే ఎంపీడీవో బి.మధుసూద నరావుతో మాట్లాడి కిందిస్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వాలన్నారు.

భూమి సర్వేలో నిర్లక్ష్యం వద్దు

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర భూమి రీసర్వేలో నిర్లక్ష్యంగా ఉండవద్దని తహసీల్దారు ఆర్.అప్పలరాజు రెవెన్యూ, సర్వే సిబ్బందికి సూచించారు. తన కార్యాలయంలో శుక్రవారం సర్వే, రెవెన్యూ సిబ్బందితో సమావేశం అయ్యారు. సర్వే చేయటంతో పాటు ఇప్పటికే సర్వే పూర్తి చేసుకున్న గ్రామాల్లో సరిహద్దు రాళ్లను పాతే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అన్ని దశలు పూర్తి చేసుకుని వచ్చిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయటంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మండల సర్వేయర్ రెడ్డి గవరయ్య, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ



కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న కృష్ణచైతన్య తదితరులు

సారవకోట: మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్ పార్టీ నాయకులు పారశెల్లి తేజేశ్వరరావు తండ్రి కృష్ణారావు ఇటీవల మృతి చెందారు. దీంతో తేజేశ్వరరావు కుటుంబాన్ని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణ చైతన్య శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయనతో పాటు నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీ, సర్పంచ్‌లు బాడాన కృష్ణారావు, శంకరరావు, వైస్ ఎంపీపీ గుజువు రం రామారావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీ కృష్ణ, నాయకులు నక్క తులసీదాస్, బొబ్బాది ఈశ్వరరావు, నిక్కు రాజశేఖర్ ఉన్నారు.

విద్యుత్ స్తంభాలు తొలగించాలి



పాఠశాల ఆవరణలో ఉన్న స్తంభాలు

మెళియాపుట్టి: దీనబంధుపురం పంచాయతీ పరిధి కుద్దబ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మైదానంలో విద్యుత్ స్తంభాలను డంప్ చేశారు. అయితే స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడానికి స్థలం సరిపోవడం లేదని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. సుమారు మూడు నెలల క్రితం స్తంభాలను సంబంధిత సిబ్బంది ఇక్కడ డంప్ చేసి వదిలేశారు. వీటిని తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చినా పట్టించుకోలేదని చెప్పారు. ఈ విషయాన్ని విద్యుత్‌శాఖ ఏఈ టి.వి.రమణమూర్తి వద్ద ప్రస్తావించగా కాంట్రాక్టర్‌కు చెప్పి తీయిస్తామన్నారు.

ఘనంగా సత్యసాయి అష్టోత్తర పూజలు

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న సత్యసాయి బాబా మందిరంలో సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి కుటుంబ ఆత్మీయ సంగమం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎ.లింగరాజు మాట్లాడుతూ.. తండులార్చనతో స్వాయి అష్టోత్తర పూజలు, నామ సంకీర్తనలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎస్.శ్రీనివాసరావు, ఎస్.మధుబాబు, గుప్త, పి.ప్రసాదరావు, నాగమణి, అప్పన్న, కృష్ణారావు, చంటి పాల్గొన్నారు.